# నెరజాణ

సంపుటము 1 | 1936 మే 1 | సంచిక 12


## బండారం బైలైంది.

వెంకటశాస్త్రి వేదాధ్యయన సంపన్నుడు. అంతేకాకుండా జట, ఘన, పనస వగైరావన్నీ, స్కూలుపైనల్లా యింగ్లీషు కోటింగు రుక్కువేసిన బాలురకు మల్లే, కంఠస్థంగా వచ్చును. ఏశుభకార్యానికయినా యితన్నే మొదట ఆహ్వానించేవారు అవూళ్ళో వారంతాను. పైవూళ్ళలోకూడా యితనికి మంచి పలుకుబడి యుండేది. జాతకాలు చూడటం, వైద్యం యితని విద్యాపాటవానికి వన్నె తెచ్చాయి. గడుస్తనం, గౌరవం, మర్యాద, చాకచక్యం, సమయస్ఫూర్తి ఉండటంచేత తదితర వైదిక బృందాన్ని నెగ్గుకొచ్చేవాడు! ఏసభకెళ్ళినా ప్రథమసభా తాంబూలం యీయాయుండేకదా! ఇదంతాచూచి ఆవూళ్ళో బ్రాహ్మలకి కన్నుగుట్టుకున్నట్టు గుండేది. ఇది కలియుగ ధర్మమేగా! ఎదుటి పచ్చ చూచి ఓర్వలేని తనం ప్రబలిపోతునాది! అందుచేతనే మిత్రులు శత్రులౌతున్నారు, సత్యం అసత్యంగా మారుతునాది! దానకర్ణులు లోభులుగా తయారౌతునారు! చర్రికుండలు సత్తెయించి, కాఫీ, యుప్మా, దోసె పలువిధములయిన అనారోగ్య వస్తువులు అమల్లోకొస్తునాయి! శాంతం చల్లారి, యుద్ధం బయలుదేరుతునాది. వెండి బంగారాలు వెళ్ళిపోయి మట్టిచిప్పలు చేతికిభూషణములుగా మారేయి! అరిషడ్వర్గాలు అగ్రస్థానాన్నలంకరిస్తోన్నాయి! గొప్పగొప్ప పరాక్రమవంతులెల్లా నాయనమ్మలమీద కత్తిగడుతునారు! 'క్రిందనుంచే పంటలూ, మీదనుంచే వానలూఉండ' నన్నట్లుగా తయారైంది లోకం, అయితే మనకెందుకా ఖాదంతాను! కథలోకి దిగుదాం!!

శాస్త్రిగారు విభూతిపిండికట్లు పెట్టి, తెల్లని పంచపట్టెంజలు పెట్టికట్టి, మొలను పొడుంకాయ, పైమీదశాలువ, దానిమీదగావంచా, మెళ్ళో రుద్రాక్షతావళంతో బయలుదేరారా అంటే అతన్ని జూచినవారంతా యుధిష్ఠిరుడో లేక ద్రోణుడో అనుకునేవారు! ప్రతివారికీ

అతన్నిచూస్తే హడలేకదూ ! వైదికలోకంలోని రంకుశింగా తిరగటం ప్రాభవించింది !

శాస్త్రివయస్సు 30 కిపైని 40 కి లోపు అంటే 36 సంవత్సరాలుంటాయిలెండి ! అంత లంబు శరీరమూ కాక, అలాఅని యీనపుడక లాలేక మధ్యరకంగా ఉన్నాడు. అగటన్ను రోలరుకి ఏమాత్రం జాస్తీగా యుండటానికేమీ అభ్యంతరం లేదు. అంత ఆజానుబాహు కాదులెండి ! పనసకాయలాంటి సన్నని శరీరం ! గోష్పాదమంతే జుట్టు ! శేషభాగమంతా చలిబిడి గుండులేక గవ్వమెరుగుకు గుండనటానికేమీ అభ్యంతరంలే ! రూపంలో వాయసానికి అన్నగారవుతారు !

పాపం యిలాంటి శాస్త్రసంపన్నుడికి, వైదికాచార పరాయణుడికి దొరికినభార్యా యెలాంటిదంటారా ! పట్నవాసపు కేటగిరీలో చేర్చవచ్చును ! మాంచి కిలాడీ ! గయ్యాళిగంప, పేరు మోహనాంగి, అందచందాలకు ఆర్టిఫిషల్ అలంకారాలు మరింత వన్నె తెస్తున్నాయి, చెంపకుపిన్ను, ముఖానికి ఫేసుపౌడరు (Face Powder) తలకు వాసన్నూనె, సిల్కుచీర, జాకెట్టూ లేని రోజులేదుకదా, ఈమెను వేయినూటపాయిలిచ్చి కొనుక్కున్నాడు వెంకటశాస్త్రి మరెక్కడా దొరకనట్టుగా. వెధవపెళ్లి లేకపోతే నష్టమేమిటి ? చెప్పుచేతల్లోలేని పిల్లలను పెండ్లాడుట తప్పా- అయితే అతను మాత్రం యేంచెయ్యగలడు, ఇంట్లోదిక్కు ఎవరూలేరు. తల్లిదండ్రిలా చిన్ననాడే ఉడాయించేరు. 'నా' అన్నవాళ్లు లేకపోతే బాగుండదని వివాహం చేసుకున్నాడీమెను. గ్రామంలోని నిరంకుశత్వం యింటికొచ్చేసరికి జోహారుగా మారేది. శాస్త్రిగడుస్తనం, సమయస్ఫూర్తి భార్యవద్ద పనికివచ్చేయికావు, ఆమె వయ్యారం, వాలకం, నటన, నాజూకు, ఆషక్కీ అంతావేరు ఇతనివైదిక తత్వంవేరు. తద్దినానికి, పెళ్ళికి గల సంబంధం లావుంది యిరువురకు...

అసలు శాస్త్రిగారి గ్రామం ముకుందరాయాగ్రహారం. దానికి కరణంగారు వాసుదేవయ్య, ఇతనూ ఓవైదిక బ్రాహ్మడే, ఇతగానికో 22 యేళ్ళ కొడుకున్నాడు. అసల్ కిలాడీ, బలే షోకిల్లా ! గజనీదండయాత్రల్లా, యింటరు(Inter) లో M. S. M. లు చూస్తూయుండేవాడు. పేరు మన్మథరావు. ఆఖరుకి విసుగెత్తి చదువు మానేసి, యింటివద్దే ఖైటాయించి యిగ్లీషు తెనుగు మాగజైన్లు తెప్పించుకొని కాలక్షేపం జేస్తున్నాడు. మన్మథరావు కింకా వివాహం కాలేదు. వీనిగృహం శాస్త్రిగారి యింటిప్రక్కనేవుంది.

మోహిని మన్మథరావుయొక్క చాకచక్యత, షోకిల్లాతనం, శరీరగాంభీర్యత జూచి ముగ్ధురాలైంది. అతనికి తన మనోవాంఛ తెలియజేస్తే యేమిమూడునో అని వూరుకుంది కొంతకాలం ! ఓర్చుకుంది ! కాని మన్మథరావు కూడా ఆత్రోవనే తొక్కాడు. ఇరువురి మనస్సులు యేకమయినాయి ! ఒకరినొకరు విడచి వుండలేనట్టు అవస్థవరకూ వచ్చింది.

* * * *

శాస్త్రి భార్యగుణగణాలు కనిపెట్టేడు ! కనిపెట్టి యేంచెయ్యను ! తనకుతానే [illegible]కోవాలి! వేరే గత్యంతరము లేదు ! ఒకవేళ గ్రహచార వశాత్తు అసంగతి యెత్తాడాఅంటే భర్త అనేనా ఆలోచించకుండా మోహిని మొహమాటపడకుండా చీవాట్లు చెప్పుదెబ్బల ఫలహారంతో భర్తను తృప్తి జేస్తుంది ! నోరుపెట్టుకొని గెలు

స్తుంది ! ఆడది ! యెవరైనా మగవాళ్ళదే తప్పం టారుగదా ! ఆడవాళ్ళకు అన్ని విషయాల్లోను 'లైసన్సే' గదా, మందిమైనా చెడుగైనా వారిద్వారాయే బయటపడును, ఈసంగతులన్నీ తెలుసును గనుక శాస్త్రి దేప్పుడా యింతకేస్తివా, యని ఆహా రాత్రుళ్ళు విచారిస్తూ, భార్యనుస్వేచ్ఛగా విడిచిపెట్టకాడు అగ్నిచుట్టచిన ఆంబోతు కోడిలా. అంతాఅమ్మగారి అధికారమే అగుట వల్ల మన్మధరావు సంగతి వేరేజెప్పటం యెందుకు !

'లోకులు కాకులువంటి' వారన్నారు. అప్పటలోగాదు, యిప్పటిలోకాదు తుదకు గ్రీన్ లాండ్‌లోనూ యేవింత బయలుదేరినా నైర్‌లెస్సే గదా ! అంచేత మోహినీ మన్మధరావుల సంగతిమాత్రం దాగుతుందా, తక్కినవాళ్ళకి, వెంకటశాస్త్రి అంటే పచ్చగడ్డి భగ్గుమన్నట్లుగా, ఎక్కడజూచినా యితనిభార్యాగూర్చె వాదప్రతివాదాలు, సకిలింపులు, వేళాకోళాలు, వెక్కిరింతలు అందుకోసం శాస్త్రికి మనస్సుచివుకబోయింది. నలుగురిలోను తలెత్తి తిరగటం యిక దుర్లభం అని యెంచి, ఆ గ్రామంవదలివేసి కాశీపోవాలని ఊహించేడు, ఈసంగతి యెవరితో జెప్పలేదు.......................

(ఒకనాడు భోజనంవద్ద శా.—)

"ఏమేవ్ ! [illegible] వాయిలు తీసుకో.

(అని యిచ్చును)

మోహిని:—(నవ్వుతో అందుకొని) 'ఏమండీయీరోజున యింత అభిమానం పుట్టింది"

శా:—'అదికాదు, నేనోసంగతి చెప్తాను వింటావా !

మో:—'అందుకోసమా యీహాపాయిలిచ్చేరు! లంచమా యేంటి"

శా:—లంచమేమిటీ, నాకుమాత్రం యెవరున్నారు ?"

మో:—'ఆ ! యేమిటో ఆసంగతి చెప్పరూ!

శా:—'ఇదుగో యిలావిను, అయిసోన్నలవాళ్ళు పెళ్ళికి యేనాం వెళ్తారుట, నిన్ను నన్నురమ్మనమని బతిమాలుకున్నారు. నువ్వొస్తావా రావా ! చెప్పు"

మో:—"నేనెందుకో చెప్పండి, వస్తేయీ సంసారమంతా యేంగాను ?"

శా:—"ఫర్వాలేదు. సావకాశమున్నంతవరకు సామాను పట్టించుకునే పోదాంలే! నీవుతప్పకుండా రావాలి" వాళ్ళఆడవాళ్ళు మరీమరీ చెప్పారు."

మోహిని అతనిమాటలన్నీ విని, యేమి యూహించినదో యేమోగాని భర్తఆశ్చర్యంపొందునట్లుగా 'వస్తానని' వాగ్దత్తం చేసింది....

* * * *

(విజయనగరం స్టేషనులో)

"ఏమండీ ! పెళ్ళివారేరీ! రైలుస్టేషను దగ్గరఉంటారని చెప్పేరు."

"వస్తారుంటావామరి"

"వస్తారేంటి! రైలుకు వేళమించి పోతున్నాది ! [illegible] !"

"ఛీ ! మూర్ఖురాలివి. నీతో [illegible] కాపురం చెయ్యలేకుండా యున్నాను. అంచేత కాశీ పోదాం అని నిన్ను మరిపించాలుపెట్టి తీసుకొచ్చా ! తెలిసిందా యికనైనాను !"

"ఏమిటేమిటీ ! ఇలానన్ను మోసగిస్తారా! ఎంతకేనా సాహసులండీ !" (స్టేషనులో అనేక




తిరహా మనుష్యులు కిలకిలలాడుతూ ఉన్నారు. ఆసమయంలో తలపై Hat, full suit తోనున్న ఓనవీన యువకుడు అచ్చటనే పదిగజాలదూరంలో పచారు చేయుచుండును. సిగరెట్టు కాలుస్తూ మోహినిని క్రీగంట చూచును. మోహిని అవన్నీ కనిపెట్టింది)

“ సాహసులేమిటి దేస్త్రా! మందమతీ! దురాన్గురాలా! నీవల్లనాకు నలుగురిలో నగుబాట్లు, ముగ్గురిలో ముచ్చట్లు కలిగాయి! ఇక నీనా బుద్ధి తెచ్చుకో ?”

(అప్పుడే కాకినాడ పాసింజరు ప్లాటుఫారంసరిగదరిజేరి నిలచెను. వెనకాలె రెండో లైన్లో పర్లాకిమిడీ పాసింజరు భస్ మస నీరు విడచిపెట్టుచుండును.)

మోహిని యామాటలను విని అయిదునిమిషాలు యిటూఅటూ నేత్రాల్ని త్రిప్పి యేమి

ఆలోచించెనోగాని నవ్వుతో భర్తతో, "భేష్! మంచిపనే చేసేరండీ! నాక్కూడా అక్కడుండటం యిష్టంలేదు. హాయిగా కాశీ వెళ్దాం!" అంది.

"కుదిరిందా బుద్ధి!"

"బాగుంది! ఇప్పటికైనా రావద్దా, పోనీ దానికేంగాని నాకు యెక్కిలి దాహం వేస్తున్నాది! చాలా రాత్రియయినట్టువుంది. పర్లాకిమిడి పేసింజరు యింకా అరగంటక్కాని బయలుదేరదు. ఆకొళాయికి వెళ్లి మంచినీళ్లు మరచెంబుతో తెద్దూ"

శాస్త్రి మోహినిలోంగుబాటునకు సంతసించి, వెంటనే మరచెంబు పట్టుకొని ధీమాగా నడచుకొనుచూ కొళాయిదగ్గరకు పోయెను. అతడు వెళ్ళుట గమనించి యామె (మోహిని) ట్రంకు నుచేత బట్టుకొని తనకొఱకు వేచియున్నదొరవలె నొప్పు మన్మథరావుని కలుసుకొని కాకినాడపోవుబండిలో నింటరు తరగతినందు నెక్కి తలుపులనుమూసి వేసింది. అంతలో ఘంటమ్రోగెను. రైలుబయలుదేరి పోవుచుండెను.

* * * *

అంత శాస్త్రి గబగబ మరచెంబుతో నీరుబట్టుకొని, తనసామానుండు తావునకు వచ్చెను. భార్యకనబడుటలేదు. వెఱ్ఱిముఖం కంగారుపడుతున్నాడు, సామాన్లుజూడగా ట్రంకులేదు. అంతనె తీనోరు మొత్తుకొనుచు, "అయ్యో! రంకుముండా యెంతపని జేస్తివే! నాబండారమంత బయటపెట్టేవా!" అనుచు ఒక ఓరొద. అక్కడున్న ప్రయాణీకులంతా యీవింతజూచి ఆశ్చర్యమును పొందేరు.

ఇంకా అచ్చటుంటే పోలీసుబాధ యుంటుందని, గుట్టుదాచుదామనుకొన్న వెఱ్ఱివెంకటశాస్త్రి భార్యచే వంచింపబడి తనసామానుతో స్వగ్రామ చేరుకున్నాడు. తన కక్షిదారులంతా పూర్వంకన్న వెక్కిరింతలూ మొదలెట్టారు. కొంతకాలం విఱ్ఱవీగుతూన్న వెంకటశాస్త్రి పామునకు కోఱలు తీసినట్లుగా, వృశ్చికానికి ముల్లు తీసేసిన విధాన అయిపోయేడు, హాయిగా మోహిని డబ్బుతోసహా మన్మథరావుతో ఉడాయించింది. ఇంతకీ మంచిఅయినా, చెడ్డయినా స్త్రీమూలాన్నే గదా! బండారం బైలయిందా లేదా! ......

—నడిమింటి సుంపస్వామి.

---

# మాయింట్లోనే

కాలం మారిపోయిందన్నారు. ఇవి పూర్వం రోజులు కావని చాటిస్తున్నారు. ఇది నవీనప్రపంచకమని మొఱపెడుతున్నారు. ప్రతివస్తువులోను నవీనలక్షణాలు కనబడుచున్నవని నొక్కిచెప్పడం మొదలెట్టారు. కాలంతో పాటు మనము కూడా మారాలన్నారు. నాకు చిన్నతనం.

ఆమాటలు నాకేమి బోధపడలా. "ఏమిటి రాతీ గందరగోళము-కాలము ఎక్కడమారిపోయిందిరా?" అని ఆలోచించి మాయింట్లో గడియారం వైపుచూశా, కాని మామూలుగానే తిరుగుతున్నాయి చిన్నముల్లు పెద్దముల్లూను. గది యివతలకు వచ్చి సూర్యుడిని చూశా, వాడుచాలా దూరాన్నే ఉన్నాడు. మాయింటికే మీ ప్రమాదం జరగలా. నుదురుమీద అరిచేయిని పాకిస్తూ ఏకదృష్టితో కళ్ళునిలబెట్టి నిశ్చలంగా దీర్ఘాలోచన చేశా. ఏమీ తేల్లేదు. సరే